అంబేద్కర్ కోనసీమ ఎస్‌పిగా రాహుల్ మీనా

రాహుల్ మీనా, ఎస్‌పి

ప్రజాశక్తి - అమలాపురం

రాష్ట్రంలో 14 జిల్లాలకు కొత్త ఎస్‌పిలను నియమిస్తూ డిజిపి హరీశ్‌కుమార్ గుప్తా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. దీనిలో భాగంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్‌పిగా రాహుల్ మీనా నియమితులయ్యారు. గుంతకల్ డివిజన్‌లో రైల్వే ఎస్‌పిగా పనిచేస్తున్న ఆయన అంబేద్కర్ కోనసీమ జిల్లాకు ఎస్‌పిగా బదిలీ అయ్యారు. ఇప్పటి వరకూ ఇక్కడ ఎస్‌పిగా పనిచేసిన బి.కృష్ణారావు పల్నాడు జిల్లా ఎస్‌పి గా బదిలీఅయ్యారు.

విభజనపై వీడని చిక్కు..

- జిల్లాల పునర్విభజనపై ప్రజల్లో చర్చ
- నివేదిక ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం
- గడువు దాటినా పర్యటించని కమిటీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాల పునర్విభజలో మార్పులు, చేర్పులు సరిహద్దు సమస్యపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల కమిటీ నేటికీ క్షేత్రస్థాయిలో పర్యటించకపోవటంపై అసలు కమిటీ ఉన్నట్టా.. లేనట్టా అనే చర్చ జిల్లా వాసుల్లో మొదలైంది. పార్లమెంటు నియోజకవర్గాల ప్రాతిపదికన గత ప్రభుత్వం చేసిన జిల్లాల పునర్విభజనతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపుతామంటూ టిడిపి అధినేత చంద్రబాబు ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విషయం విదితమే. అధికారంలోకి వచ్చిన ఏడాదికి ఎట్టకేలకు కేబినెట్ సమావేశంలో చర్చించారు. మంత్రులతో కమిటీ వేయడంతో పాటు నెల రోజులలో నివేదిక ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తమ ప్రయోజనాల కోసం రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల పునర్విభజన అంశాన్ని తెరపైకి తెచ్చింది. జిల్లాల పేర్లు మార్చేందుకు సన్నాహాలు చేస్తోంది. రెవెన్యూ డివిజన్లు, మండలాలు, గ్రామ సరిహద్దుల మార్పుల అంశాన్ని పరిశీలించేందుకు ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గత నెల 7న జిఒ 1378 జారీ చేశారు. అయితే నెల రోజులు దాటినా ప్రజల నుంచి వినతులను స్వీకరించేందుకు ఇప్పటికీ ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు.

జిల్లాల పునర్విభజనతో సమస్యలు ఉత్పన్నం

మండపేట తూర్పు గోదావరి జిల్లా కేంద్రం రాజమహేంద్రవరానికి 35 కిలోమీటర్ల దూరం. దీంతో ఆ నియోజకవర్గాన్ని సైతం తూర్పు గోదావరి జిల్లాలో కలపాలన్న డిమాండ్ ముందు నుంచీ ఉంది. దీనిపై గతంలో ఆందోళనలు సైతం చేపట్టారు. అనపర్తి నియోజకవర్గం తూర్పు గోదావరి జిల్లాలో ఉంది. కేవలం పెదపూడి మండలం మాత్రం కాకినాడ జిల్లా పరిధిలోకి వస్తుంది. పెదపూడి మండలాన్ని తూర్పు గోదావరిలో కలుపుతారా, లేక అనపర్తి నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో కలుపుతారా, ఉంచేస్తారా అన్న సందిగ్ధం నెలకొంది. గోపాలపురం నియోజకవర్గం తూర్పు గోదావరి జిల్లా పరిధిలోకి వస్తుంది. ద్వారకాతిరుమల మండలం మాత్రం ఏలూరు జిల్లా పరిధిలో ఉంది. ఒకే నియోజకర్గంలో రెండు జిల్లాల పరిపాలన అంశాలు నెల కొంటున్నాయి. గోకవరం మండలం రెవెన్యూ డివిజన్ పరిధిలో తూర్పు గోదావరి జిల్లాలో భాగంగా ఉంది. కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం పరిధిలో ఉండటంతో ఈ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అక్కడి ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. రంపచోడవరం ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉన్నప్పటికీ తూర్పు గోదావరి జిల్లాలో కలవనుందని తెలుస్తోంది. కూటమి నేతలు, ప్రజా ప్రతినిధులకు రాజకీయంగా అనుకూలంగా ఉండేలా మార్గదర్శకాలు రూపొందించేందుకు సన్నద్ధమవుతున్నట్టు సమాచారం.



గడువు దాటినా పర్యటించని కమిటీ

జిల్లాల పునర్విభజనపై ఏర్పాటైన మంత్రుల కమిటీ గడువు తేదీ దాటినా జిల్లాలో పర్యటించలేదు. మంత్రుల కమిటీలో రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, పొంగూరు నారాయణ, వంగలపూడి అనిత, బిసి నేతలు జనార్ధనరెడ్డి, నిమ్మల రామానాయుడు, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్ సభ్యులుగా ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు వినతులు ఇచ్చారని, వాటిపై సమావేశంలో చర్చించామని మంత్రి అనగాని గత నెలలో వెల్లడించారు. అగస్టు 29, 30వ తేదీల్లో మంత్రులు రెండు బృందాలుగా విడిపోయి జిల్లాలో పర్యటించనున్నట్లు ప్రకటించారు. ఉమ్మడి 13 జిల్లా కేంద్రాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి, ప్రజా ప్రతినిధులు, ప్రజలతో వినతులు స్వీకరించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 2వ తేదీ నాటికి వినతుల ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు ప్రకటించారు. నివేదికను సిఎం చంద్రబాబుకు అందించి తుది నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. డిసెంబర్ చివరి నాటికి సరిహద్దుల మార్పుల ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. మండలాలు, రెవెన్యూ డివిజన్ సరిహద్దులు మాత్రమే మార్చనున్నారు. నియోజకవర్గాల్లో మార్పులు చేర్పులు చేయడం లేదని వెల్లడించారు. కొన్ని ప్రాంతాలు జిల్లా కేంద్రానికి 150 కిలో మీటర్ల దూరంలో ఉన్నాయని. వాటిపై తగిన నిర్ణయం తీసుకోనున్నట్లు ప్రకటించారు.

మహిళా సమస్యలపై ఐద్వా పోరాటం

సమావేశంలో మాట్లాడుతున్న ఆదిలక్ష్మి

ప్రజాశక్తి - అమలాపురం

మహిళా సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) పోరాటం చేస్తోందని ఐద్వా జిల్లా బాధ్యురాలు డి.ఆది లక్ష్మి అన్నారు. ఐద్వా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం డివిజన్ ముఖ్య బాధ్యుల సమావేశం శనివారం స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆర్.సుశీల అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి డి.ఆదిలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) అభివృద్ధి కావాలని ఆకాంక్షించారు. మహిళలపై వేధింపులు గృహహింస విద్యార్థునులపై వేధింపు లాంటి సమస్య లతో నేటి మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వీటి పరిష్కారానికి స్త్రీ సమానత్వం, మహిళలపై అత్యాచారాలు, వేధింపులు అరికట్టాలని, స్థానిక సంస్థల పరిష్కారం చేయాలని ఐద్వా అనేక సంవత్సరాలుగా పోరాడుతోందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నేటి యువత మత్తు పదార్థాలకు బాని సలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై అవగాహనా కార్యక్రమాలు ఐద్వా నిరంతర నిర్వహిస్తుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. మహిళలపై వేధింపులతో పాటు వివిధ రంగాల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, స్కీం వర్కర్ల సమస్యలపై కూడా ఐద్వా కృషిని కొనసాగించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జిల్లాలో ఐద్వా మహిళా సంఘం అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సంఘ సభ్యత్వం, స్థానిక కమిటీల నిర్మాణం, స్థానిక సమస్యలపై కృషిని కొనసాగించాలని, అనంతరం జిల్లా మహాసభలు నిర్వహించాలని ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. కార్యక్రమంలో జి.దైవ కృప, కె.బేబీగంగరత్నం, బి.ఎస్తేరురాణి, సుబ్బలక్ష్మి, పి.అమూల్య, హైమావతి, ఉమ, సత్యవాణి, మణిమాల, మరియమ్మ, తులసి, గౌరీ, విజయలక్ష్మి, పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

ముక్తేశ్వరం విద్యార్థుల క్షేత్రపర్యటన

ప్రజాశక్తి - అయినవిల్లి

మండలంలోని ముక్తేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9,10 తరగతులు చదువుతున్న విద్యార్థులు క్షేత్రపర్యటనలో భాగంగా అంబాజీపేటలోని వైఎస్ఆర్ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. అక్కడ శాస్త్రవేత్తలను అడిగి అనేక విషయాలు తెలుసుకున్నారు. కొబ్బరిలో వచ్చే వివిధ రకాల తెగుళ్ల వాటి నివారణ, శిలీంధ్రాల వ్యాప్తి వాటికి గల కారణాలు పరిష్కారాల గురించి శాస్త్రవేత్తలు విద్యార్థులకు వివరించారు. అనంతరం కొబ్బరి పంటలలో సాగు చేసే అంతర పంటలైన కోకో, అరటి, కంద మొదలగు పంటల గురించి వాటి వలన వచ్చే అదనపు ఆదాయాన్ని గురించి, సేంద్రియ ఎరువుల తయారీ వాడకం గురించి అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులు అడిగిన పలు సందేహాలకు శాస్త్రవేత్తలు సమాధానాలిచ్చారు. ఈ సందర్భనలో ఒకేషనల్ ట్రైనర్ ఎల్.కమల ప్రియ, జి.సాయి శ్రీనివాస్, వై.వెంకటేష్, జి.భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అంబాజీపేట విశ్వవిద్యాలయాన్ని సందర్శిస్తున్న విద్యార్థులు

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

ప్రజాశక్తి - మామిడికుదురు

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ అన్నారు. స్థానిక అంబేద్కర్ సామాజిక భవనంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు భూపతి మనోహర్ రాజు అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో మండల పరిధిలో టెన్త్, ఇంటర్లో 63 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు రూ.1.50లక్షల నగదు పురస్కారాలు, షీల్డ్‌లు ఎంఎల్ఎ చేతుల మీదుగా అందజేశారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు మట్టా నాగరాజు, బత్తుల రమాబాయి, బెస్ట్ అవార్డు గ్రహీత ఆర్అండ్‌బి డిఇఇ నేల శ్రీని వాస రావు, ఐదుగురు రిటైర్డ్ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిపి కుసుమ వనజకుమారి, పి.గన్నవరం ఎంఇఒ కోన హెలినా, ప్రధానకార్యదర్శి కారుపల్లి కల్యాణ్‌బాబు, ఆర్థిక కార్యదర్శి నేల శ్రీనివాస్ రావు, రిటైర్డ్ ఎంఇఒ నీతిపూడి చంద్రరావు, భూపతి వెంకటపతి, కలిగితి పల్లంరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్న ఎంఎల్ఎ గిడ్డి సత్యానారాయణ

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ప్రకృతి వ్యవసాయంపై మండలంలోని లొల్ల గ్రామంలో రైతులకు శనివారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డిజిటల్ ఫెసిలేటర్ ఆకుల వీరబాబు రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించడంతో పాటు ప్రకృతి ద్వారా పండించిన పంటలను తింటే వాటి వల్ల కలిగే ఉపయోగాల గురించి వివరించారు. అనంతరం లొల్ల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో డ్రోన్ ద్వారా 20 ఎకరాలలో ప్రకృతి కషాయాన్ని పిచికారీ చేయించారు. ఈ విధానంపై ప్రస్తుత పరిస్థితుల్లో రసాయనిక ఎరువులు పురుగుమందులు వాడడం వల్ల ఉత్పత్తుల్లో వాటి అవశేషాలు ఉండి పోతున్నాయని అన్నారు. రసాయన ఎరువులతో పండించిన పంటలను తినడం ద్వారా ప్రజలు అనారోగ్యం పాలవుతుందని అన్నారు. ప్రతి రైతు కొంత పొలంలో ప్రకతి వ్యవసాయం చేపట్టి ఆరోగ్యకరమైన ఉత్పత్తులు పండించాలని అన్నారు. కార్యక్రమంలో ఆదర్శ రైతులు దండు రామకృష్ణంరాజు, మీసాల తాతారావు, అబ్బిరెడ్డి సత్తిపండు నంబూరి సూర్యనారాయణ రాజు, కాయల విష్ణు, ఐసిఆర్‌పిలు పాల్గొన్నారు.

పలుచోట్ల అన్నదానాలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వినాయకచవితిని పురస్కరించుకుని మండలంలోని ర్యాలివెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద మరియు లొల్ల వినాయకుని గుడి వద్ద ఆలయ నిర్వాహకులు శనివారం భారీ స్థాయిలో అన్నదానం నిర్వహించారు. సుమారు పదివేల మంది వరకు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

కార్టూ'నిజం'



వైద్యశిబిరం ఏర్పాటు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి - రాజోలు

వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ దేవ వరప్రసాద్

శెట్టిబలిజ యువత అణ్యక్షుడు డి. సాయికిరణ్ తన కుమార్తె లిషిక పుట్టినరోజు సందర్భంగా మెగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలనే ఆలోచన యువతకు స్ఫూర్తిదాయకమని రాజోలు ఎంఎల్ఎ దేవవరప్రసాద్ అన్నారు. శనివారం శివకోటి గ్రామం జడ్‌పి హైస్కూల్లో గ్రామానికి చెందిన శెట్టిబలిజ యువత అధ్యక్షుడు డి.సాయి కిరణ్ కుమార్తె పుట్టినరోజు సందర్భంగా వినుత్నంగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. 200 మందికి బిపి, షుగర్, ఇసిజి, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. ఈ సందర్భంగా ముందుగా రాజోలు ఎంఎల్ఎ వరప్రసాద్ చేతుల మీదుగా మెడికల్ క్యాంప్ ప్రారంబించారు. అనంతరం జరిగిన సమా వేశంలో ఎంఎల్ఎ మాట్లాడుతూ ప్రస్తుతం యువత చెడు వ్యసనాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. అలా కాకుండా తన కుమార్తె లిషిక పుట్టిన రోజు సందర్భంగా ఆర్భాటాలకు పోకుండా సేవా దృక్పథంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన సాయి కిరణ్‌ను అభినందించారు. సాయికిరణ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ నక్కా రామారావు, డెల్టా ఛైర్మన్ గుబ్బల శ్రీనువాస్, ఎంపిపి దుర్గ, ఎంపిటిసి సభ్యులు బొడ్డు కృష్ణారావు, ఉంద్రు సూర్యారావు, కసుకుర్తి త్రినాథ్ స్వామి, జనసేన నాయకులు దిరిశాల బాలాజీ, పినిశెట్టి బుజ్జి, చాగంటి స్వామి, మంగెన భూదేవి నానీ, ఉంద్రు అనిల్ పలువురు పాల్గొన్నారు.

100 మందికి ఉచిత వైద్యపరీక్షలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఉచ్చిలి గ్రామంలో శనివారం వేజ్ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరంలో 100 మందికి వైద్యపరీక్షలు చేశారు. పోతుమూడి శేషరత్నం వేజ్ సంస్థ ఫౌండర్, సొసైటీ అధ్యక్షులు తోటకూర సుబ్బరాజు సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో రాజమండ్రికి చెందిన మదర్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, గౌతమి నేత్రాలయం, శ్రీ రామ దంత వైద్యశాల వైద్య నిపుణులు పాల్గొని సుమారు వంద మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. బిపి, షుగర్, కీళ్ళ నొప్పులు, ఎముకలు పరీక్షలు, కంటికి పరీక్షలు, దంత పరీక్షలు, స్త్రీలకు వైద్య పరీక్షలు చేశారు. ప్రతి ఒక్కరికి ఉచితంగా మందులు అందజేశారు. పది మందికి కంటి ఆపరేషన్ కొరకు ఆసుపత్రి సిఫారసు చేశారు. 20 మందికి కళ్ల జోళ్లను పంపిణీ చేశారు.

మానసిక ఉల్లాసానికి క్రీడల దోహదం

ప్రజాశక్తి - మండపేట

క్రీడా పోటీలను ప్రారంభించిన ఎంఎల్ఎ వేగుళ్ల

క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహద పడతాయని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. శనివారం మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన 49వ రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్ చాంఫియన్ షిప్ పోటీలు ఎంఎల్ఎ వేగుళ్ల, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, క్రీడా జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లో ప్రావీణ్యంసంపాదించాలని అన్నారు. క్రీడల్లో రాణించడం ద్వారా అత్యున్నత శిఖరాలు చేరుకోవ చ్చునని అన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సాధారణమేనని, ఓటమి గెలుపునకు నాంది కావాలి అని క్రీడాకారులకు సూచించారు. క్రీడల్లో రాణించి దేశానికి, రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలన్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన టెన్నికాయిట్ ఆటగాళ్లకు ఎంఎల్ఎ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొద్దిసేపు ఎంఎల్ఎ వేగుళ్ల టెన్నికాయిట్ ఆడి అందరినీ అలరించారు.

డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నగర పంచాయతీ పరిధిలోని స్థానిక డాక్టర్ ఎంజీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం లోని డిగ్రీ కళాశాలలో శుక్రవారం సాయంత్రం ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఫేర్‌వెల్, ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత కొత్తగా కళాశాలలో చేరిన విద్యార్థులను పరిచయ స్వాగతం పలికారు. ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థుల డ్యాన్స్ ప్రోగ్రామ్స్, విద్యార్థుల గోల్స్‌పై జరిగిన స్పీచ్‌లు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొ న్నారు.

డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

సమస్యలపై యుటిఎఫ్ రణభేరి

- 15 నుంచి 19 వరకూ నిర్వహణ
- విజయవంతానికి యుటిఎఫ్ నాయకుల పిలుపు

మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు జ్యోతిబసు

ప్రజాశక్తి - అమలాపురం

పాఠశాల విద్యారంగ, ఆర్థికపరమైన సమస్యలపై సెప్టెంబర్ 15 నుంచి 19 వరకు నిర్వహించే యుటిఎఫ్ రణభేరి జాతాను విజయవంతం చేయాలని యుటిఎఫ్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.సురేంద్రకుమార్, ఎంటివివిఎస్.సుబ్బారావు పిలుపునిచ్చారు. అమలాపురం యుటిఎఫ్ జిల్లా కార్యాలయం నందు శనివారం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శులు కిషోర్‌కుమార్, జ్యోతిబసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడిచిన ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని, ఉపాధ్యాయులపై యాప్‌ల పని భారం, విద్యాశక్తి కార్యక్రమాలు, పరీక్ష మూల్యాంకనం, ఆన్లైన్ అప్లోడ్, గ్రీన్‌పాస్‌పోర్ట్ మొదలైన బోధనేతర పనులు ఉపాధ్యాయులపై విపరీతమైన పని ఒత్తిడి కలగజేస్తున్నారని, వెంటనే బోధనేతర పనులు అన్ని రద్దు చేయాలని తెలియజేశారు. పి ఆర్ సి కమిషన్ వెంటనే నియమించాలని, డిఎలు విడుదల చేయాలని, ఐఆర్ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలలో సెప్టెంబర్ 15 నుంచి 19 వరకు యుటిఎఫ్ రణభేరి జాత జరుగుతుందన్నారు. తదుపరి సెప్టెంబర్ 25న రాష్ట్రంలో బహిరంగ సభ ద్వారా యుటిఎఫ్ రణభేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమాలన్నింటిలో ఉపాధ్యాయులు అందరూ పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లాలో విద్యార్థుల నూతన అడ్మిషన్లు అధికంగా చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. జిల్లా కార్యవర్గ సమావేశంలో గౌరవ అధ్యక్షులు పెంకే వెంకటేశ్వరరావు, సహాధ్యక్షులు జివి రమణ, సీతా దేవి, కోశాధికారి సిహెచ్.కేశవరావు, జిల్లా కార్యదర్శు లు, జిల్లాలో మండల, పట్టణశాఖల కార్యకర్తలు పాల్గొన్నారు.

పంపిణీ చేస్తున్న సర్పంచ్ సతీష్ కుమారి

వెంకటాయపాలెంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని వెంకటాయపాలెం గ్రామంలో గ్రామ సర్పంచ్ ఎల్లమెల్లి సతీష్‌కుమారి శనివారం స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. గ్రామంలో ఉన్న రెండు రేషన్ షాపుల వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్యూ ఆర్ కోడ్‌తో ఉన్న స్మార్ట్ రేషన్ కార్డులు ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాత రేషన్ కార్డులను తొలగించి క్యూఆర్ కోడ్‌తో ఉన్న స్మార్ట్ కార్డులను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రేషన్ షాపుల డీలర్లు, రేషన్‌కార్డు లబ్ధిదారులు, కూటమి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శాంతియుత పరిష్కారమే లోక్‌అదాలత్ లక్ష్యం

లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న జడ్జి కె.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - రామచంద్రపురం

వివాదాలను శాంతియుతంగా, రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడమే లోక్‌అదాలత్ ప్రధాన లక్ష్యమని మండల లోక్ అదాలత్ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్వరరావు అన్నారు .శని వారం నేషనల్ లోక్ అదాలత్ సందర్భంగా న్యాయవాదులు, కక్షిదారులతో కలిపి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్‌అదాలత్ 143 కేసులు పరిష్కారం అయ్యాయని అన్నారు . వీటి విలువ రూ.1,42,78,311 ని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నిజాం శారద, అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ వి.నాగేశ్వరరావు నాయక్, బార్‌అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఉండవల్లి గోపాలరావు, బొడ్డు వరాహనరసింహమూర్తి, ట్రెజరర్ చింతపల్లి శ్రీనివాస రావు, మాజీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు పిల్లి మురళీమోహన వెంకటరమణ, పలివెల సత్య నారాయణ, సీనియర్ న్యాయవాదులు, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం: కక్షిదారులకు సత్వర న్యాయం అందించడమే లోక్ అదాలత్‌ల ముఖ్య ఉద్దేశ్యం అని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా అన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా శనివారం స్థానిక కోర్టు ప్రాంగణంలో జరిగిన లోక్ అదాలత్‌లో 209 కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించారు. ఈ కేసుల ద్వారా మొత్తం అపరాధ రుసుము రూ.20,23,856 వసూళ్ల చేసినట్లు మేజిస్ట్రేట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎజిపి కాశి సిద్ధార్థ కుమార్, అడ్వకేట్స్ టి.నాగరాజారావు, బీర ప్రసాద్ బాబు, జి.శ్రీనివాసరావు, ఎండి అలీహసన్, కెవిఎల్ వి.ప్రసాద్, కె.అఖిలేష్, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం కోర్టులో జాతీయ లోక్ అదాలత్

సీజనల్ వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి - అంబాజీపేట

గంగలకుర్రు బాలుర సమీకృత వసతి గృహంలో అంబాజీపేట పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కెఎన్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం చర్మవ్యాధులకు మందులు పంపిణీ చేసినట్లు సిహెచ్‌ఒ బి.అప్పారావు తెలిపారు. డెంగీ జ్వరాలు, వ్యాధులు, వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్, కిమ్స్ హౌస్ సర్జన్ ఎస్.అర్చన, ఎంఎల్‌హెచ్‌పి(ఎం)ఎ.రాధా నరసింహం, దుర్గా ప్రసాద్, ఎల్‌టి.రవితేజ, ఎఎన్ఎమ్ నాగలక్ష్మి, వి.శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ కె.శ్రీనివాస్

దాతలకు స్వామి వారి చిత్రపటం అందజేత

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ దేవస్థానంలో నిర్వహించే శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్ కు ఏలూరుకు చెందిన అక్కినేని బాలకృష్ణ, షాజని దంపతులు, వారి కుటుంబ సభ్యులు శనివారం రూ.10,116 విరాళంగా అందజేశారని ఆలయ సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణ రాజు తెలిపారు. దాతలకు ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేసి శ్రీ స్వామివారి చిత్రపటం అందజేశారన్నారు. వివిధ విభాగాల ద్వారా బాల బాలాజీ స్వామికి రూ.3,32,965 ఆదాయం సమకూరిందని సత్యనారాయణ రాజు తెలిపారు.

యాత్రికులతో వాడపల్లి కిటకిట

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం శనివారం యాత్రికులతో కిటకిటలాడింది. రెండవ శనివారం సెలవు దినం కావడంతో ఆలయానికి యాత్రికులు పోటెత్తారు. రాత్రి 9 గంటలకు యాత్రికులు రద్దీ కొనసాగింది. ఆలయ డిసి ఏర్పాట్లను పూర్తి చేసి పర్యవేక్షించారు. ఏడు ప్రదర్శక్షణలు చేసే యాత్రికులతో ఆలయ మాడవీధులు నిండిపోయాయి.

నేరాలు ఘోరాలు

గుర్తు తెలియని మహిళ మృతి

ప్రజాశక్తి - రావులపాలెం

స్థానిక అమలాపురం రోడ్డులో గుర్తు తెలియని మహిళ మృతి చెందినట్లు ఎస్ఐ చంటి తెలిపారు. మృతురాలు రోడ్డు దాటుచున్న సమయంలో ఏదైనా వాహనము ఢీకొట్టి ఉండవచ్చునని, మతురాలి వయస్సు 25 నుంచి 30 సంవత్సరాలు ఉండవచ్చునని ఎస్ఐ తెలిపారు. పోలీసులు వివ రాలు ప్రకారం శనివారం ఉదయం కొమర్రాజులంక వంతెన వద్ద రావులపాలెం నుంచి అమలాపురం రోడ్డులో గుర్తు తెలియని మహిళ అపస్మారక స్థితిలో ఉంది. దీంతో అటుగా వెళుతున్న వ్యక్తులు108కి ఫోన్ చేశారు. ఆమెను అంబులెన్స్‌లో కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. అయితే అప్పటికే ఆమె చనిపోయినట్లు వచ్చిన ఆసుపత్రి ఇంటిమేషన్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రావుల పాలెం ఎస్ఐ చంటి తెలిపారు.

రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి -కొవ్వూరు

గోదావరి రైల్వే స్టేషన్- కొవ్వూరు మధ్య గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు రైల్వే ఎస్ఐ పి.అప్పారావు తెలిపారు. ఆదివారం ఉదయం ఏదైనా రైలు నుంచి జారి పడటం లేదా ఇతర కారణాల చేత మృతి చెంది ఉండవచ్చునని భావిస్తున్నామన్నారు. మతుని వద్ద ఏ విధమైన ఆధారాలు లభ్యం కాలేదని ఆయన తెలిపారు. మతదేహాన్ని కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రి మాచురికి తరలించినట్లు ఆయన తెలిపారు.

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

ప్రజాశక్తి -దేవరపల్లి

యర్నగూడెంలో శుక్రవారం రాత్రి విద్యాదాఘాతంతో బాదంపూడి ప్రవీణ్ (19) మృతి చెందాడు. గంగవరం మండలం నెల్లిపూడికి చెందిన ప్రవీణ్, యర్నగూడెంలో చిన్న హోటల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం రాత్రి నీటి కోసం పక్కింటి వద్ద మోటార్ కలెక్షన్ ఇస్తుండగా విద్యుత్ షాక్‌తో తీవ్రంగా గాయపడ్డాడు. కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళుతుండగా మృతి చెందాడు. ఎస్ఐ సుబ్రహ్మణ్యం కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బైకు ఢీకొని వ్యక్తి మరణం

ప్రజాశక్తి-కడియం

మురమండ గ్రామ శివాలయం వద్ద రోడ్డు మీద వెళుతుండగా గ్రామానికి చెందిన ఉలుసు నారాయణరావు (65)ను శుక్రవారం రాత్రి ఒక బైకు బలంగా ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని అంబులెన్సులో రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ప్రమాదానికి కారణమైన మురమండ గ్రామానికి చెందిన మందపల్లి నరేంద్రను అదుపులోనికి తీసుకున్నట్లు ఎస్ఐ ధనలక్ష్మి ప్రసన్న తెలిపారు. ఈ ఘటనతో మురమండ గ్రామస్తులు భారీ సంఖ్యలో కడియం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. గ్రామంలో యువకులు బైకులను అత్యంత వేగంగా నడుపుతూ గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

చినుకు...వణుకు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

అల్పపీడన ద్రోణి ఫలితంగా కురుస్తున్న వర్షాలు అన్నదాతలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. అధిక వర్షాల కారణంగా రబీ సీజన్‌లో ఇప్పటికే రెండు సార్లు నార్లు పాడైపోయిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో తాజాగా కురుస్తున్న వర్షాలు రైతులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. పంటల కాల్వల ఆధునికీకరణ, మురుగు కాల్వల పూడిక తీత చేపట్టకపోవటంతో చిన్నపాటి వర్షాలకే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పంటపొలాల్లో నీరు నిలిచిపోతున్నాయి. మరోవైపు ఇప్పటికీ యూరియా కష్టాలు వెంటాడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఊహించని విధంగా సాగు విస్తీర్ణం తగ్గిపోయినట్లు తెలుస్తోంది. తూర్పుగోదావరి జిల్లాలో 50 వేల ఎకరాల్లో నాట్లే పడలేదు. అమలాపురం, కాకినాడ జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర లభించక పోవటం, ప్రభుత్వం కొనుగోలు చేసినా సకాలంలో నగదు చెల్లించకపోవటం వంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మరోవైపు ప్రకృతి వైపరీత్యాలు గోరుచుట్టుపై రోకలి పోటులా మారటం రైతులలో క్రమంగా ఆసక్తి తగ్గుముఖం పడుతోంది. తాజాగా ధాన్యం కొనుగోలుపై మంత్రి నాదెండ్ల మనోహర్ చేసిన ప్రకటనపైనా రైతులలో భిన్నాభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రతి సీజన్‌లోనూ దాన్యం దిగుబడిలో 50 శాతం కొనుగోలు చేయటం లేదని, లక్ష్యంలో అధిక భాగం మెట్ట ప్రాంతానికే పరిమితం కావటంతో డెల్టా రైతులు దళారులను ఆశ్రయించాల్సి వస్తోందనే ఆవేదన వ్యక్తమవుతోంది. పాలక ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించకపోతే జిల్లాలో ప్రతి సీజన్ లోనూ సాగు విస్తీర్ణం తగ్గే ప్రమాదం లేదకపోలేదని రైతులు రైతు సంఘాల ప్రతినిధులు హెచ్చరిస్తున్నారు.

రక్షక భటులకే రక్షణ కరువు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శాంత్రి భద్రతలు కట్టు తప్పుతున్నాయనే విమర్శలకు రాజమహేంద్రవరంలో జరిగిన ఘటన దర్పణం పడుతోంది. అర్ధరాత్రి మద్యం సేవిస్తున్న వారిని మందలించిన ఓ కానిస్టేబుల్‌పైనే సదరు తాగుబోతులు వీరంగం వేయటం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అయితే ఘటన జరిగిన 24 గంటల్లోనే నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకోవటం పోలీస్‌బాస్‌ల ప్రతిష్టను నిలబెట్టింది. అదే విధంగా నల్లజర్ల రిసార్ట్స్‌లో అశ్లీల నృత్యాలు, రాజమహేంద్రవరంలో ఓ కిలేడీ కాంట్రాక్టరు హనిట్రాప్ చేసిన ఘటనల్లో రాజకీయ పెద్దల హస్తం ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా సెటిల్‌మెంట్‌లు, దందాలకు కొదువే లేకుండా పోతుంది. గతంలో ప్రతి నెలా రౌడీషీటర్లకు పోలీసులు కౌన్సిల్లింగ్ ఇచ్చేవారని ప్రస్తుతం ఆ దాఖలాలే లేకపోవటంతో పెచ్చరిల్లుపోతున్నారనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసు అధికారులు నూతన విధానాలకు తెరలేపారు. బహిరంగ ప్రదేశాలల్లో గంజాయి, మద్యం సేవించే వారిని అదుపులోకి తీసుకునేందుకు తీసుకొచ్చిన డ్రోన్ నిఘా ఆశాజనక ఫలితాలను ఇస్తోంది. వందల సంఖ్యలో కేసులు నమోదు అవుతున్నాయి. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో మరింత నిఘా పెంచాల్సిన అవసరాన్ని గుర్తించి ఉన్నతాధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

స్మార్ట్ కార్డుల పంపిణీ

పౌరసరఫరాల శాఖలో రాష్ట్ర ప్రభుత్వం సాంకేతికతను జోడించి అందుబాటులోకి తీసుకొచ్చిన స్మార్ట్ కార్డుల పంపిణీ ప్రహసనంలా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ కార్డులలో పేర్లు మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించిన విషయం విధితమే. కొత్త కార్డులకు వివాహ ధృవీకరణ పత్రాలు కోరటంతో ప్రజల నుంచి వ్యతిరేకత రావటంతో ఎట్టకేలకు ప్రభుత్వం వెనక్కి తగ్గింది. దరఖాస్తుల ప్రక్రియ నుంచే మొదలైన ఇబ్బందులు కార్డులలో పేర్లు నమోదులోనూ కొనసాగాయి. కార్డులలో పేర్లు నమోదు, జిల్లాల పేర్లు నమోదు తప్పుల తడకగా రావటంతో లబ్ధిదారులలోనూ ఆందోళన నెలకొంది. ఇవి సరిచేయించుకోవటం కోసం సచివాలయాల వద్దకు క్యూ కడుతున్నారు. మరోవైపు పంపిణీలోనూ బాలారిష్టాలు వెంటాడుతున్నాయి. గడిచిన నెల రోజులలో కేవలం 50 శాతానికి మించి పంపిణీకి నోచుకోలేదు. స్మార్ట్ రేషన్‌కార్డులను తొలుత రేషన్ డిపోలో పంపిణీ చేసిన విషయం విధితమే. అక్కడ సరఫరాకు ఇబ్బంది తలెత్తే అవకాశం ఉండటంతో రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి ఇవ్వాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. అయితే ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవటం విస్మయానికి గురి చేస్తోంది. స్మార్ట్ కార్డులలో నమోదైన పేర్లలో తప్పులను సరిచేయటంతో పాటు సకాలంలో పంపిణీ చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

శాంతించిన గోదావరి

గత వారం కంటిమీద కునుకు లేకుండా చేసిన గోదావరి ఈ వారంలో శాంతించింది. ఎగువ రాష్ట్రాల్లో కురిసిన వర్షాల కారణంగా గత వారంలో గోదావరి రెండు సార్లు వదర పోటెత్తిన విషయం విధితమే. దీంతో గోదావరి పరివాహక ప్రాంతాలు, లంక గ్రామాల్లో ప్రజలు బిక్కు బిక్కు మంటూ జీవనం గడిపారు. ప్రస్తుతం వదర తగ్గుముఖం పట్టడంతో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు అల్పపీడన ద్రోణి ఫలితంగా సముద్ర తీర ప్రాంతాల్లో ఎగసి పడుతున్న అలలు తీర ప్రాంత వాసులను ఆందోళనలకు గురి చేస్తున్నాయి.

ఆలమూరు సొసైటీ లో సమావేశంలో మాట్లాడుతున్న నేతలు

ఉద్యోగ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలి

జిల్లా సహకార సంఘాల ఉద్యోగుల సంఘం డిమాండ్

ప్రజాశక్తి - ఆలమూరు

జిల్లా సహకార సంఘాల ఉద్యోగుల ఉద్యోగ విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని జిల్లా సహకార సంఘాల ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. జిల్లా సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ సర్వసభ్య సమావేశం జిల్లా సంఘ అధ్యక్షుడు యెర్రంశెట్టి రామచంద్రరావు అధ్యక్షతన ఆలమూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తోట వెంకట రామయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని, జిఒ నెంబర్ 36 ప్రకారం జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి పెంకె సత్యనారాయణ మాట్లాడుతూ ఈ రెండు ప్రధాన డిమాండ్లను అమలు చేయకపోతే ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. సహకార సంఘాల ఉద్యోగుల డిమాండ్లకు మద్దతుగా ఉంటామని గౌరవ అధ్యక్షుడు నూకల బలరాం (సిఐటియు) వ్యాఖ్యానించారు. కార్యక్ర మంలో యూనియన్ జిల్లా కోశాధికారి బొబ్బా రామసుబ్రహ్మణ్యం చౌదరి, సభ్యులు పాల్గొన్నారు.

సమస్య పరిష్కారంపై శెట్టిబలిజ యువత హర్షం

ప్రజాశక్తి - కొత్తపేట

గత నెల రోజులు నుంచి శెట్టిబలిజల కుల ధ్రువీకరణ పత్రాల విషయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ప్రభుత్వం ముగింపు పలకడంతో కొత్తపేట మండల శెట్టిబలిజ యువత హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం జారీ చేసిన చీకటి జిఒ వల్ల శెట్టిబలిజలకు అన్యాయం జరిగిందన్నారు. ఈ విషయాన్ని కూటమి ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని సవరించిందన్నారు. ఈ సందర్భంగా సిఎం నారా చంద్రబాబు, మంత్రి వాసంశెట్టి సుభాష్, కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇక పై శెట్టిబలిజ కుల ధ్రువీకరణ పత్రం పొందినప్పుడు ఇతర కులాల పేర్లు చేర్చకుండా మంత్రి వాసంశెట్టి సుభాష్, ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు గెజిట్ నోటి ఫికేషన్ తీసుకు రావడానికి చేసిన కృషి మరువలేనిదన్నారు. కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ టిడిపి యువ నాయకులు బొక్కా ప్రసాద్, కొత్తపేట నియోజకవర్గ బిసి సెల్ ఉపాధ్యక్షులు ముషిని వెంకట రమణ, కొత్తపేట నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కముజు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొబెషనరీ డిఎస్‌పి ప్రదీప్తి ఆధ్వర్యంలో ఆసుపత్రికి తరలిస్తున్న సిబ్బంది, జాలర్లు

వృద్ధుడిని రక్షించిన ప్రొబెషనరీ డిఎస్‌పి

ప్రజాశక్తి - ఆలమూరు

జొన్నాడ గౌతమి గోదావరి నది వంతెన పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకోబోతున్న వృద్ధుడిని అటుగా వెళుతున్న ప్రొబెషనరీ డిఎస్‌పి రక్షించారు. ఈ ఘటన శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ జి.నరేష్ తెలిపిన వివరాలు ఇవి.. ఆత్రేయపురం మండలంలోని లొల్ల కొత్త కాలనీకి చెందిన కుంపట్ల సత్యనారాయణ జొన్నాడ బ్రిడ్జ్ 15వ పిల్లర్ వద్ద నుండి చనిపోవాలని గోదావరిలోకి దూకుతున్నాడు. అయితే ఈ సమయంలో అటుగా రాజమండ్రి వైపు వెళ్తున్న 2023 బ్యాచ్‌కి చెందిన ప్రొబెషనరీ డిఎస్‌పి పి.ప్రదీప్తి చూసి వెంటనే ఆలమూరు పోలీస్‌స్టేషన్‌కి ఫోన్ చేశారు. స్పందించిన ఎస్ఐ సిబ్బందిని అప్రమత్తం చేశారు. వార ఘటనాస్థలానికి వెళ్లి జాలర్ల సాయంతో మర పడవపై వెళ్లి వృద్ధుడిని రక్షించారు. అలాగే స్పృహ కోల్పోయిన వృద్ధుడిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చేందుకు ప్రొబిషనరీ డిఎస్పి ప్రదీప్తి సహకారం అందిచారని ఎస్ఐ నరేష్ తెలిపారు. సత్య నారాయణకు వైద్యులు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేసినారు. ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపారు. వృద్ధుడిని రక్షించినందుకు జిల్లా ఎస్‌పి కృష్ణారావు, డిఎస్‌పి మురళీ మోహన్ ప్రొబెషనరీ డిఎస్‌పి ప్రదీప్తి, కానిస్టేబుళ్లు పలివెల రాజు, హోంగార్డ్ సాయి, జాలర్లు జక్కాల సూరిబాబు, కోమల దుర్గ ప్రసాద్‌కు అభినందనలు తెలిపారు.

మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ప్రభుత్వం మాతాశిశు మరణాలను నివారించి, మొబైల్ అధారిత మెరుగైన ఆరోగ్య సేవలను అందించేందుకు కిల్కారి కార్యక్రమం ఉపయుక్తంగా ఉంటుందని జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ బివివి.సత్యనారాయణ పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని ఎయిమ్స్ ఇంజినీరింగ్ కళాశాలలోని జిల్లా కార్యాలయాల ప్రాంగణంలోని డిఎంహెచ్ఒ కార్యాలయాన్ని శనివారం ఢిల్లీ నుండి వచ్చిన కిల్కారి టీం సందర్శించింది. జిల్లా టీం తో కలిసి ప్రోగ్రామ్ అమలవుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.ఈ ప్రో గ్రామ్ ముఖ్య ఉద్దేశ్యం జిల్లా వ్యాప్తంగా గర్భిణీలు, బాలింతల వివరాలను మొబైల్ ఫోన్ కు అనుసం ధానించడం ద్వారా నేరుగా గర్భిణి లేదా బాలింతలకే కిల్కారి కాల్ చేసి ఆరోగ్య సంబంధిత విషయా లను తెలుసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. గర్భిణి నాలుగో నెల నుంచి బిడ్డ పుట్టిన ఏడాది వరకు కిల్కారి కాల్ చేసి ఎప్పుడు ఏ జాగ్రత్తలు పాటించా లో వివరించడమే కాకుండా, వాయిస్ కాల్స్ ద్వారా సమాచారం అందిస్తారన్నారు. లబ్ధిదారులకు నెం.911600 103660 నుంచి కిల్కారి కాల్ వస్తుందన్నారు. ఈ నెంబర్ సేవ్ చేసుకుంటే కాల్ ఎత్తి వినగాలుగుతారు. మరల తిరిగే వినాలి అంటే నెం.14423కి కాల్ చేసి వినవచ్చునన్నారు. కార్యక్రమంలో అమిత్, కిరణ్, భూషణ్, రాజు తదితరులు పాల్గొన్నారు..

స్మార్ట్ కార్డుల పంపిణీ వేగవంతం

ప్రజాశక్తి - అమలాపురం

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక టెక్నాలజీతో రేషన్ అక్రమాలకు చెక్ పెడుతూ రూపొందిం చిన స్మార్ట్ కార్డులు వేగంగా పంపిణీ జరుగుతున్నాయని జెసి టి.నిశాంతి శనివారం ఒక ప్రకట నలో తెలిపారు. దాదాపు లక్ష కార్డుల పంపిణీ పూర్తయిందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్డుని ముద్రించ డంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు బదులుగా పూర్వపు ఉమ్మడి జిల్లా తూర్పుగోదావరి పేరు చాలా కార్డుల్లో వచ్చిందన్నారు. దీనికి కారణం ఆధార్ కార్డు డేటా ప్రకారమే ఈ కార్డులు ముద్రి ంచడం జరిగిందన్నారు. దీనివల్ల ప్రభుత్వ పథకాలు యథావిధిగా ఎటువంటి అభ్యంతరాలకు తావు లేకుండా అందుతాయన్నారు. స్మార్ట్ కార్డులు ఆధార్‌లో వున్న డేటా ఆధారంగా ముదరించటం వలన ఈ విధంగా జరిగిందన్నారు. త్వరలో స్మార్ట్ రేషన్ కార్డులలో చేర్పులు మార్పులు కొరకు ఎడిట్ ఆప్షన్ వస్తుందన్నారు. అప్పుడు ఈ యొక్క కార్డులలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాగా మార్చుకు నేందుకు వెసులుబాటు కలుగుతుందన్నారు.

ఆధార్ కార్డ్ డేటా ప్రకారమే స్మార్ట్ కార్డులు

మామిడికుదురు: టెక్నాలజీతో రేషన్ అక్రమాలకు చెక్ పెడుతూ రూపొందించిన స్మార్ట్ కార్డులు మండలంలో అన్ని రేషన్ షాపుల్లో లబ్దిదారులకు పంపిణీ చేస్తామని తహశీల్దార్ సునీల్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్డుని ముద్రించడంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు బదులుగా పూర్వపు తూర్పుగోదావరి పేరు చాలా కార్డులో వచ్చిందని దీనికి కారణం ఆధార్ కార్డు డేటా ప్రకారమే ఈ కార్డులు ముద్రించడం జరిగిందన్నారు. దీనివల్ల ప్రభుత్వ పథకాలు యథావిధిగా ఎటువంటి అభ్యంతరాలకు తావు లేకుండా అందుతాయని జెసి టి.నిశాంతి ఒక ప్రకటనలో తెలిపారన్నారు. స్మార్ట్ కార్డులు ఆధార్‌లో వున్న డేటా ఆధారంగా ముద్రించడం వలన ఈ విధముగా జరిగిందని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఇటువంటి పొరపాట్లు జరిగాయని అంతేగాని ఉద్దేశపూర్వకంగా మన జిల్లాలో మాత్రమే ఈ విధంగా జరగలేదన్నారు. ఇది కేవలం సాంకేతికంగా జరిగిన పొరపాటు అని జెసి తెలియజేశారన్నారు. అంతమాత్రాన ప్రభుత్వం అందించే రాయితీలు ఆగిపోకుండా యథావిధిగా అధికారులు అందిస్తారని లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు గతంలో మాదిరిగా ప్రస్తుతం జారీ చేసిన క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ కార్డుల ద్వారా అన్ని రకాల రాయితీలను నిత్యావసర వస్తువులు పొందవచ్చున్నన్నారు. త్వరలో స్మార్ట్ రేషన్ కార్డులలో చేర్పులు మార్పులు కొరకు ఎడిట్ ఆప్షన్ వస్తుందన్నారు. అప్పుడు ఈ కార్డులలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాగా మార్చుకునేందుకు వెసులుబాటు కలుగుతుందన్నారు. మార్పు కోరుకునే వారు తమ సచివాలయంలో సంప్రదిస్తే మార్పు చేస్తామన్నారు.

ఆర్.కృష్ణయ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య 72వ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు రామచంద్రపురం నియోజకవర్గం మైనారిటీ బిసి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన చేస్తున్న పోరాటాలకు బిసి సంఘాలు అండగా ఉంటాయని, కృష్ణయ్యకు వివరించినట్లు విలేకరులకు తెలిపారు.

నేడు ఉచిత నేత్ర శిబిరం

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టణంలోని గణపతి నగరంలో ఉన్న చిన్నమంద చర్చిలో ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ ఉచిత నేత్ర చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు చర్చి నిర్వాహకులు డాక్టర్ ఎం.రాజేష్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సెయింట్ పుష్ప చారిటబుల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అగర్వాల్ కంటి ఆసుపత్రి, సుభద్ర ఐ కేర్ సెంటర్ సౌజన్యంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ళజోళ్లను తక్కువ ధరకు అందించనున్నట్టు చెప్పారు. అలాగే అపోలో ఆసుపత్రి ఆధ్వర్యంలో బిపి, షుగర్ పరీక్షలు చేస్తారని తెలిపారు. పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

యూరియా కోసం రైతుల రాస్తారోకో

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోయూరియా కోసం రైతులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. మండలంలోని చేబ్రోలు సొసైటీకి శనివారం యూరియా లోడు రావడంతో రైతులు పెద్దఎత్తున తరలివచ్చారు. యూరియా కోసం రైతులు ఒకరిపై ఒకరు పోటీపడి కూపన్ల కోసం ఎగబడ్డారు. తోపులాట మధ్య పోలీసు బందోబస్తు పెట్టి కొద్ది మందికి కూపన్లు మంజూరు చేశారు. కూటన్లు అందుకున్న రైతులకు యూరియాను సరఫరా చేశారు. అయితే కొద్దిమందికే కూపన్లు ఇవ్వడంతో ఆగ్రహించిన రైతులు చేబ్రోలు మెయిన్ రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. పెద్దఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో ఎస్ఐ ఎన్.రామ కృష్ణ సంఘటనా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. ట్రాఫిక్‌కి అంతరాయం కలిగించవద్దని కోరారు. వచ్చే లోడుకు సంబంధించి కూపన్లు ఇప్పిస్తామని వ్యవసాయ శాఖ ఎడి పి.స్వాతి హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళనను విరమించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి సభ్యులు ఉలవకాయల నాగ లోవరాజు మాట్లాడుతూ ఉదయం నుంచి రైతులు యూరియా కోసం సొసైటీ వద్ద బార్లు తీరితే సొసైటీ అధికారులు కొంతమందికే కూపన్లు ఇచ్చి మిగిలిన వారికి యూరియా లేదని చెప్పడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఓరిగంటి ప్రసాదరావు, ఓరిగంటి మణికంఠ, నూజివీడు సూర్య, ఓరిగంటి చక్రం, తదితర రైతులు పాల్గొన్నారు.

ఆదిత్యలో ముగిసిన వర్క్‌షాప్

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెంలోని ఆదిత్య ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదు రోజుల వర్క్‌షాప్ శనివారం ముగిసింది. ఈ వర్క్‌షాప్‌లో మొబైల్ అప్లికేషన్ డెవలప్‌మెంట్‌లో ఉపయోగించే ఆధునిక సాంకేతికలపై అవగాహన కల్పించారు. ప్రాజెక్ట్ ఆలోచనల రూపకల్పన, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అనువర్తనాల అభివృద్ధి, పద్ధతులను వివరించారు. ఈ తరహా శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్, వృత్తి అవకాశాలను మెరుగు పరుస్తాయని డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డాక్టర్ మేడపాటి శ్రీనివాసరెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రో ఎంబి.శ్రీనివాస్ ప్రో. వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఎ.రమేష్, డాక్టర్ ఎస్. రమాశ్రీ అన్నారు.

తెలుగు యువత అధ్యక్షుడు శ్రీనివాస్‌కు ఘన సత్కారం

ప్రజాశక్తి - ఆలమూరు

ఇటీవల కొత్తపేట నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షునిగా జొన్నాడకి చెందిన భావన శ్రీనివాస్ నియమితులయ్యారు. అదే గ్రామానికి చెందిన మాజీ తెలుగు యువత అధ్యక్షుడు నాన్నవరపు నాగరాజు ధ్వర్యంలో తారకరామా కాలనీ యూత్ సభ్యులు శనివారం శ్రీనివాస్‌ను ఘనంగా సత్కరించారు. ముందుగా భారీ కేక్ కట్ చేసి అభినందనలు తెలియజేశారు. గ్రామ టిడిపి నాయకులు తాడి శ్రీనివాసరెడ్డి, గొడవర్తి దుర్గాప్రసాద్, నామాల సూరిబాబు, సొసైటీ అధ్యక్షుడు మేడపాటి రామా రెడ్డి, ద్వారంపూడి సతీష్ రెడ్డి, మల్లిడి సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు సాయి దుర్గ ఎంపిక

ప్రజాశక్తి - అంబాజీపేట



సాయిదుర్గ

టైక్వాండో రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు అంబాజీపేటకు చెందిన కెకె.సాయి దుర్గ ఎంపికైనట్లు కోచ్ పి.భార్గవి, రాఘవేంద్ర శనివారం తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ నెల 12 న కాకినాడలో జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ అండర్-19 సెలెక్షన్స్ నందు సాయిదుర్గ 55 కేజీల విభాగంలో మొదటి స్థానం కైవసం చేసుకుందన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సాయి దుర్గను సీనియర్ కోచ్ పి.త్రిమూర్తులు, ఎస్ఐ కె.చిరంజీవి, హెచ్ఎం సాయిరాం, వ్యా యామ ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

తీర ప్రాంతంలో అసిస్టెంట్ కలెక్టర్ పర్యటన

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మండలంలోని ఉప్పాడ సముద్ర తీర ప్రాంతంలో అసిస్టెంట్ కలెక్టర్ మనీషా శనివారం మధ్యాహ్నం పర్యటించారు. అలల తాకిడి ఎక్కువగా ఉన్న కొత్తపట్నం సమీపంలో ఆమె పర్యటించి కోతకు గురౌతున్న ప్రాంతాలపై ఆరా తీశారు. కొత్తపట్నం సమీపంలో ఉన్న పాఠశాలను ఆమె పరిశీలించారు. ఉప్పాడ కాకినాడ బీచ్ రోడ్‌లో ధ్వంసం అయిన బీచ్ రోడ్డు పరిశీలించారు. గ్రామ ప్రజలతో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో కరెంటు లేక చాలా ఇబ్బందులు గురవుతున్నామని, రాత్రి సమయంలో బిక్కుబిక్కుమంటూ ఉంటున్నామని గ్రామస్తులు ఆమెకు వివరించారు. తక్షణమే విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ఏర్పాటు చేయాలని స్థానిక అధికారులను అసిస్టెంట్ కలెక్టర్ ఆదేశించారు. అలల తాకిడి కారణంగా కొత్తపట్నం వాసులకు రేషన్ అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పర్యటనలో ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు, తహశీల్దార్ చిన్నారావు, ఎంపిడిఒ, తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలకు రాట ముహూర్తం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండల కేంద్రమైన కపిలేశ్వరపురం లో ఈ నెల 22 నుంచి నిర్వహించనున్న దేవి నవరాత్రుల ఉత్సవాలకు శనివారం రాట ముహూర్తం చేశారు. దేవి నిర్వహణ కమిటీ అధ్యక్షులు కొరపాటి రాంబాబు, నామాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేద పండితులు వై శ్రీనివాస్, ఓంకార్, అర్చకత్వంలో రాటకు ప్రత్యేక పూజలు నిర్వహించి రాట ముహూర్తం చేశారు. ఎలాంటి అవిఘ్నాలు జరగకుండా దేవీ నవరాత్రులు సక్రమంగా జరగాలంటూ అమ్మవారికి పూజలు చేశారు. కార్యక్రమంలో కె.రాంబాబు, ఎన్.శ్రీనివాస్, దేవి కమిటీ సభ్యులు, గ్రామస్తులు, యాత్రికులు, తదితరులు, పాల్గొన్నారు.

భజన కళాకారుడు నాగేశ్వరరావుకు నివాళి

ప్రజాశక్తి - రామచంద్రపురం

వేట్లపాలెంకు చెందిన ప్రముఖ భజన కళాకారుడు పెండ్యాల నాగేశ్వరరావు మాస్టారు ఆగస్టు 25న మరణించారు. ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో గడచిన పది సంవత్సరాలుగా ప్రతి ఏడాది సేవలందించారు. ఆయన మృతికి సంతాపంగా భీమేశ్వ రాలయ ప్రాంగణంలోని పైడా వారి అన్న సత్రంలో సంతాప సభ శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో జానపద మృత్తి కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కైరం వీర వెంకట సత్యనారాయణ), రంగంపేట వీరన్న చౌదరి, పెద్దాపురం నీలం శ్రీనివాసు, ఒడిసె లేరు నెహ్రూ, వేలంగి శారద, రాజమహేంద్రవరం తులసమ్మ, వేట్లపాలెం నాగు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 200 మంది వరకు భజన కళాకారులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో చర్చి రెక్టర్ మృతి

ప్రజాశక్తి - రావులపాలెం

రావులపాలెం లూథరన్ చర్చి రెక్టర్ సిఆర్ కప్పల వరప్రసాద్ (72) శనివారం అనారోగ్యంతో ఆయన స్వగృహంలో తుది శ్వాస విడిచారు. ఇటీవల కొద్దీ నెలలు క్రితం నుంచి ఆయన అనారోగ్యం తో బాధపడుతున్నారు. ఈయన రాయవల్లూరులో చికిత్స చేయించుని రావుల పాలెంలో తన స్వగృహం లో విశ్రాంతి తీసుకుంటాన్నారు. అయితే ఆయన శనివారం మరలా అస్వస్థతకు గుర య్యారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతు తుది శ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల ఎంఎల్ఎ బండారు సత్యానందరావు, మాజీ ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి, విక్టరీ వెంకట రెడ్డి తదితరులు సంతాపం తెలిపారు.

ఎంఎల్‌ఎను కలిసిన మత్స్యకార సొసైటీ సభ్యులు

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని గొల్లలగుంట మత్స్య సహకార సంఘం నూతన పాలకవర్గం సభ్యులు శనివారం ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు బత్తిన రామకృష్ణ ఆధ్వర్యంలో పలువురు వైసిపికి రాజీనామా చేసి టిడిపిలో చేరారు. వారికి ఎంఎల్ఎ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రకటన

ది.13-09-2025వ తేదీన ఉదయం 11.00లకు రాజమండ్రి కోటిపల్లి బస్‌స్టాండు నందు మాకు రాజమండ్రిలో R.S.No.412, 480, లో గల భూములకు సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు రాజమండ్రి రిజిస్ట్రారు ఆఫీసులో రిజిష్టరు కాబడినది.03-10-2002, ద.నెం. 4553/ 2005, 31-10-2011 ద.నెం.365/ BK 3/2011 గల వీలునామా, ది.30-10-2002 ద.నెం.5394/2002 ది.30-10-2002 ద.నెం.4554/ 2005అను నెంబర్లు గల దస్తావేజులు మరియు వీటికి సంబందించిన లింకు దస్తావేజులు, మాఇంటి తాళములు గుత్తి, మరియు 5,000/- రొక్కం గల పర్సు వున్న బ్యాగు పోయినది. ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రస్సుకు అందచేయవలసినదిగా కోరుచున్నాము. వారిక తగిన బహుమతి ఇవ్వగలవారము.

శ్రీమతి అంగటిపల్లి వెంకటరమణ భర్త ఎ.సి.వై.రెడ్డి
లింగం సింధూరి, తండ్రి శ్రీనివాస్
లింగం గీతిక రెడ్డి తండ్రి శ్రీనివాస్
30-9-55, బెస్తవీది జె.పి.రోడ్డు, రాజమండ్రి
సెల్. 7013835393

పబ్లిక్ నోటీస్

బచ్చు వీర వెంకట అన్నపూర్ణ శేషారత్నం, భర్త సుబ్రమణ్య గుప్త, డోర్‌నెం.2-28, హాసన్‌బాద గ్రామం, రామచంద్రాపురం మండలం డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపురస్తురాలు యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నాకు గిఫ్ట్ సెటిల్‌మెంట్ దస్తావేజు ది.01-09-2025, దస్తావేజు నెం. 3585/2025 రీత్యా డా॥బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ద్రాక్షారామ సబ్ రిజిస్ట్రారులో చేరిన, హసన్‌బాద గ్రామపంచాయితీ ఏరియాకు చెందిన హసన్‌బాద గ్రామం R.S.No.79/1, లో 448చ॥గ స్థలము అందలి డోర్‌నెం.2-22 గల ఆర్.సి.సి. బిల్డింగ్ కలదు. దాని యొక్క ఒరిజినల్ లింక్ దస్తావేజులు 1) ఒరిజినల్ క్రయ అగ్రిమెంట్‌తో కూడిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ది.07-12-2015, దస్తావేజు నెం.3130/2015, ద్రాక్షారమ యస్.ఆర్.ఒ మరియు 2) ఒరిజినల్ క్రయ అగ్రిమెంతో కూడిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజు నెం.3130/2015, ది.17-12-2015కు ఒరిజినల్ రద్దు దస్తావేజు ది.13-08-2018, దస్తావేజు నెం.2759/2018 ద్రాక్షారామ యస్.ఆర్.ఒ ఈ రెండు ఒరిజినల్ దస్తావేజులు ఫోటో కాపీల నిమిత్తం నా ఇంటి నుంచి ద్రాక్షారామం వెళ్ళే దారి మధ్యలో ది.30-08-2025న పడిపోయినవి. సదరు ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్ ఎవరికైనా దొరికిన యెడల అందచేయవలసినదిగా కోరుచున్నాను.

బచ్చు వీర వెంకట అన్నపూర్ణ శేషారత్నం
సెల్.9019667910

మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా జడ్జి, కాకినాడ వారి కోర్టులో
ARB E.P. 630 of 2024 in ARBITRATION CASE No.918 of 2011
Between:
M/s. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) కాకినాడ బ్రాంచ్ తరపున బ్రాంచ్ సీనియర్ బిజినెస్ మేనేజర్ మరియు పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ వెంకట రమణ కె, తండ్రి: పోతురాజు, వయస్సు: 52 సం॥లు కాకినాడ జె.సి.జె.సి. లిమిట్స్ ...డి. హెచ్.ఆర్
మరియు
1. చేకూరి వెంకట కృష్ణంరాజు, తండ్రి: విజయ రామరాజు, వయస్సు: 51 సం॥రం॥లు, వ్యాపారం, డోర్ నెం.67-13-3, ఎల్.బి.నగర్, కాకినాడ- 533001, కాకినాడ జిల్లా-533006, కాకినాడ జె.సి.జె.సి. లిమిట్స్
2. పెనుమత్స ఎన్.వి.పి.వర్మ, భర్త: సుబ్బరాజు, వయస్సు 50 సం॥రం॥లు, వ్యాపారం, డోర్.నెం.: 70-3ఎ-2బి, 2వ వీధి, ఆర్.టి.సి. కాలనీ, కాకినాడ-533001, కాకినాడ జె.సి.జె.సి.లిమిట్స్ ...జె.డి.ఆర్స్

పై నెంబరు గల ఆర్బిట్రేషన్ అవార్డ్ తాలూకు సొమ్మును వసూలు ఇప్పించవలసిందిగా కోరుతూ డి.హెచ్.ఆర్. దాఖలు చేసిన ఇ.పి.లో 2వ జె.డి.ఆర్/ ప్రతివాదికి మహారాజశ్రీ పైన తెలిపిన కోర్టు వారు పలుమార్లు 0.21 Rule 22 C.P.C ప్రకారం నోటీసులు పంపినప్పటికి సదరు 2వ జె.డి.ఆర్. తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు ఇ.పి. ది. 15-09-2025 తేదీన వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టులో ఉదయం 10.30 ని॥లకు హాజరై ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని ఎడల పై ఇ.పి. తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పుట్రేవ్ అజేయ్‌కుమార్, కడలి దుర్గార్జున్, అడ్వకేట్స్,
కాకినాడ ది.14-09-2025
మహమ్మద్ ఆలీ వీధి, గాంధీనగర్, కాకినాడ. సెల్: 94944 85234

మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా జడ్జి, కాకినాడ వారి కోర్టులో
ARB E.P. 632 of 2024 in ARBITRATION CASE No.933 of 2011
Between:
M/s. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) తరపున సీనియర్ బిజినెస్ మేనేజర్ మరియు పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ వెంకట రమణ కె, శ్రీ బాల ఈఎన్‌టి హాస్పిటల్ ఎదురుగా, దంటు వారి వీధి, కాకినాడ జె.సి.జె.సి. లిమిట్స్ ...డి. హెచ్.ఆర్
మరియు
1. M/s. పి.యస్.ఆర్.ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తరపున మేనేజర్ సాగి రామకృష్ణంరాజు, డోర్ నెం.69-7-25, ఎఫ్1, శేషాద్రి టవర్స్, వేగుళ్ళ పాపయ్య వీధి, కాకినాడ, కాకినాడ జె.సి.జె.సి. లిమిట్స్
2. పెనుమత్స ఎన్.వి.పి.వర్మ, భర్త: సుబ్బరాజు, వయస్సు 50 సం॥రం॥లు, వ్యాపారం, డోర్.నెం.: 70-3ఎ-2బి, 2వ వీధి, ఆర్.టి.సి. కాలనీ, కాకినాడ-533001 కాకినాడ జె.సి.జె.సి.లిమిట్స్ ...జె.డి.ఆర్స్

పై నెంబరు గల ఆర్బిట్రేషన్ అవార్డ్ తాలూకు సొమ్మును వసూలు ఇప్పించవలసిందిగా కోరుతూ డి.హెచ్.ఆర్. దాఖలు చేసిన ఇ.పి.లో 2వ జె.డి.ఆర్/ ప్రతివాదికి మహారాజశ్రీ పైన తెలిపిన కోర్టు వారు పలుమార్లు 0.21 Rule 37 C.P.C ప్రకారం నోటీసులు పంపినప్పటికి సదరు 2వ జె.డి.ఆర్. తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు ఇ.పి. ది. 16-09-2025 తేదీన వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టులో ఉదయం 10.30 ని॥లకు హాజరై ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని ఎడల పై ఇ.పి. తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పుట్రేవ్ అజేయ్‌కుమార్, కడలి దుర్గార్జున్, అడ్వకేట్స్,
కాకినాడ ది.14-09-2025
మహమ్మద్ ఆలీ వీధి, గాంధీనగర్, కాకినాడ. సెల్: 94944 85234

ప్రకటన

మహారాజ శ్రీ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) నిడదవోలు వారి కోర్టులో
O.S.No: 5/2024
Between:
శ్రీ షేక్ షరీఫ్, తండ్రి : కాలామస్తాన్ వలి, ముస్లిం, పురుషుడు, వయస్సు 25 సం॥లు, ప్రైవేటు ఎంప్లాయి, డి.నెం: 3-88-1, తాడిమళ్ళ గ్రామం, నిడదవోలు మం॥, తూ॥గో॥జిల్లా ...వాది
VS
శ్రీ షేక్ ఫకీర్, తండ్రి : మీరా ముస్లిం, వయస్సు 39 సం॥లు, పురుషుడు, కేబుల్ నెట్ వర్క్ డి.నెం.: 5-88/16, మెంటాలమ్మ గుడి వద్ద, మెంటాలమ్మ నగర్, రేలంగి, ఇరగవరం మండలం, ప॥గో॥జిల్లా. ...ప్రతివాది
పై నెంబరు గ్రంథములో వాదిగారు, ప్రతివాది అయిన మీపై ప్రోనోటు బాకీ పరిహారము నిమిత్తము పై కోర్టు వారి ఎదుట పై నెంబర్ దావా వేసియున్నారు. పై దావాలో మీకు కోర్టువారి ద్వారా మరియు పోస్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపినప్పటికీ మీరు అందుకుని యుండలేదు. కాబట్టి మీరు ది.29-09-2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ అభ్యంతరములను తెలియజేసుకోవలెను. లేనియెడల ఈ దావా పరిహారము మీ పరోక్షమున తీర్మానము చేయుదురని శ్రీ కోర్టు వారి ఆదేశానుసారము మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.
ఇట్లు
శ్రీ యస్.వి.వి.సూర్యనారాయణ B.Sc, B.L.
అడ్వకేట్, ఉనకరమిల్లి, నిడదవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా,
సెల్ : 94409 33563, 87905 27745.
ప్రదేశం : నిడదవోలు, తేది : 13.09.2025

IN THE COURT OF THE VII ADDITIONAL DISTRICT JUDGE : PEDDAPURAM
E.P. 17/2022 in I.A. 971/2017 in O.S. 166/2013
Between:
Kadali Lakshmi Kumari (Died) and 5 Others ...Decree Holder
and
Koppisetty Ravi Seshu Kumar and 3 Others ...Judgment Debtors
JDr's
1) Koppisetty Ravi Seshu Kumar, S/o. (Late) Prabhakara Rao, Aged 60 Years, D.No. 79-18-10, Omkar Street, Opp. Sai Baba Street, Tilak Road, Rajahmundry.
2) Koppisetty Srinivasa rao, S/o. (Late) Prabhakara Rao, Aged 55 Years, D.No. 22-9-3, PVSN Enclave, Kambala Cheruvu, Korukonda Road, Veerabhadrapuram, Rajahmundry.
3) Koppisetty Venkat, S/o. (Late) Prabhakara Rao, Aged 50 years, D.No.79-18-10, Omkar Steet, Opp. Sai Baba Street, Tilak Road, Rajahmundry.
4) Chitturi Padma, W/o. Krishna Rao, C/o. Koppisetty Ravi Seshu Kumar, Aged 53 years, D.No.79-18-10, Omkar Street, Opp. Sai Baba Street, Tilak Road, Rajahmundry.
సదరు పై నెంబరు గ్రంథమున ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తి వేలం నిమిత్తము మీ అభ్యంతరములు ఏమయినా ఉన్నవా అని తెలియగోరుతూ శ్రీ కోర్టు వారు మీకు ఎన్నిసార్లు (Sale Notice) సమన్లు జారీ చేయించినప్పటికీ ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీరు ది.19-09-2025 సం॥ తేదీన ఉదయం 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై, మీరు స్వయంగా కానీ మీ ప్లీడరు గారి ద్వారా గానీ మీ అభ్యంతరములు తెలియచేసుకోవలెను, లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
Schedule: East Godavari District, Prathipadu Mandal, Prathipadu Sub-Registrar, Peddipalem Gram panchayat, Peddipalem Village, Zeriot Dry Land in S.No.77/2B and S.No.77/3B to an extent of Ac.3.70 cents and Ac.2.05 cents total extent of Ac.5.75 cents is within the following boundaries with easement rights: East: Land of Eegala Sathibabu. South: Puntha to some extent and land of Gantla Gangaraju to some extent. West: Irrigation Canal. North: Land of Kadali Vijay Kumar. within the above boundaries with all easementary rights, rights of ways, water ways etc.
// By Court Order //
KATTA BAHUDEVATA PRATAP KUMAR, BATHALA NARESH, Advocates
D.No. 9-11-23, Flat No. 4, R.K. Apartments, Nookalamma Temple Street, Gandhi Nagar
KAKINADA - 4. Cell: 98480 36321